క్లుప్తంగా

పేపర్ మిల్లు విశ్రాంత అధికారుల ఆత్మీయ సమావేశం

ప్రకాశం నగర్: ఆంధ్రప్రదేశ్ పేపర్ మిల్లు రాజమహేంద్రవరంలో ఏర్పాటు చేసి 60 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆదివారం స్థానిక ఆనంద్ రీజెన్సీ వేదికగా ఆత్మీయ సమావేశం నిర్వహించారు. 1964 నుండి పేపర్ మిల్లులో పనిచేసి, ఉద్యోగ విరమణ చేసిన అధికారులు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. విశ్రాంత అధికారులు పేపర్ మిల్లుతో, నగరంతో తమ అనుబంధాలు, అనుభవాలను గుర్తు చేసుకున్నారు. పేపర్ మిల్ దినదినాభివృద్ధి ఎలా చెందినదీ, తాము పేపర్ మిల్‌లో పని చేసే సమయంలో పేపర్ ఉత్పత్తి జరిగే విధానం, అభివృద్ధి చెందిన ప్రస్తుత తరుణంలో జరుగుతున్న ఉత్పత్తులపై చర్చించారు. ఈ సందర్భంగా పేపర్ మిల్లు విశ్రాంత అధికారుల సంఘం రాజమహేంద్రవరం అధ్యక్షుడు టీకే విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఎంఎస్ రాధాకృష్ణరావును ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో బీసీ బెనర్జీ, దేబ్, కేసీ ఈరన్న, గుప్తా, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు



క్రిస్మస్ కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు చెబుతున్న అబ్రహం

రాజమహేంద్రవరం రూరల్: రాజవోలు రమాదేవి గార్డెన్స్‌లో శనివారం రాత్రి రాజమండ్రి డివిజన్ ఎంప్లాయీస్, ఆలిండియా ఎస్సీ, ఎస్టీ కాన్ఫెడరేషన్(న్యూఢిల్లీ), ఏపీ ప్రేయర్ టీం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాన్ఫెడరేషన్ రాజమండ్రి శాఖ అధ్యక్షుడు చింతా సురేష్ నేతృత్వంలో జరిగిన ఈ వేడుకలో ముఖ్యఅతిథిగా విద్యా శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎస్.అబ్రహం హాజరై, క్రిస్మస్ కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలిపారు. ప్రముఖ దైవజనులు ఎంఎస్ సునీల్‌వర్ధన్ క్రిస్మస్ సందేశాన్ని అందించారు. మానవాళిపై దేవునికి ఉన్న ప్రేమ, ప్రణాళిక గొప్పదని, వారి రక్షణ కోసమే ఏసుక్రీస్తు ఈ లోకానికి వచ్చారన్నారు. విశ్రాంత ప్రొఫెసర్ డా.ఆర్ నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలలో 13 ఏళ్లుగా క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్న చింతా సురేష్‌ను ఉద్యోగులు అభినందించారు. ఈ వేడుకల్లో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అధ్యక్షులు సానబోయిన రామారావు, బద్దె జార్జిఆంథోని, ఎల్‌వీ ప్రసాద్, జిల్లా విజిలెన్స్ అండ్ మైనార్టీ సభ్యులు జి.అనంతబాబు, ఏఎల్ఎస్‌వో డి.రమేష్‌బాబు, జిల్లా విద్యా శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటరాజు, విశ్రాంత డైట్ ప్రిన్సిపాల్ అప్పారి జయప్రకాశరావు, ఆర్ట్సు కళాశాల లెక్చరర్ జె.జాకబ్, పందిరి మహేష్, అశోక్‌రాజ్, కె.శ్రీనివాస్, ఎం.రవికుమార్, నల్లూరి మహేష్, డి.డేవిడ్, మత్సేటి ప్రసాద్, పాస్టర్ టాటావిక్టర్, ధర్నాలకోట వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పంట కోతలు పూర్తి

కడియం: మండల పరిధిలో వరి పంట కోతలు పూర్తయ్యాయని వ్యవసాయాధికారి కె.ద్వారకాదేవి తెలిపారు. కడియం, జేగురుపాడు, మురమండ గ్రామాల్లో సుమారు 150 ఎకరాలు మాత్రమే ఇంకా కోయాల్సి ఉందన్నారు. ఊడ్పుల సమయంలో వచ్చిన భారీ వర్షాల కారణంగా ఆయా గ్రామాల్లో నాట్లు దెబ్బతిన్నాయని, వాటిని తిరిగి ఊడ్చడంతో ప్రస్తుతం కోతలు ఆలస్యమైనట్లు ఏవో వివరించారు. దాళ్వాలో మండలవ్యాప్తంగా 1121 రకాన్నే రైతులు ఎక్కువగా సాగు చేస్తున్నారన్నారు. ప్రస్తుతం నారుమడుల పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. ఓపెన్ మార్కెట్‌లో అమ్ముకునేందుకు బొండాలు రకాన్ని కూడా పలువురు రైతుల సాగు చేస్తున్నట్లు చెప్పారు.



క్రిస్మస్ పండగకు అమ్మకానికి విద్యుత్ స్టార్లు, అలంకరణ సామగ్రి



అమ్మకానికి సిద్ధంగా ఉంచిన విద్యుత్ స్టార్లు



వివిధ మోడళ్ల స్టార్లు, అలంకరణ వస్తువులు

మార్కెట్‌కు క్రిస్మస్ కళ

- వివిధ మోడళ్లలో స్టార్లు, శాంతాక్లాజ్, క్రిస్మస్ ట్రీలు
- చర్చిలను అలంకరించే వస్తువులన్నీ లభ్యం
- క్రైస్తవ సోదరుల ఇళ్లల్లో పండగ కాంతులు

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): డిసెంబర్ నెల వచ్చిందంటే చాలు నగరంతో పాటు, గ్రామాల్లోని చర్చిలు, వీధులు విద్యుత్ కాంతులు, స్టార్లతో కళకళలాడుతాయి. తమ ఇళ్లను విద్యుత్ వెలుగులతో అలంకరించి క్రైస్తవ సోదరులు.. ఇంటిపై ఆకర్షణీయమైన స్టార్‌ను ఏర్పాటు చేస్తారు. ప్రతి చర్చిని వివిధ అలంకరణలు, విద్యుత్ వెలుగులతో తీర్చిదిద్దుతారు. క్రిస్మస్ పండగకు అవసరమైన ప్రతి వస్తువు రాజమహేంద్రవరం మార్కెట్‌లో లభ్యమవుతోంది. వివిధ మోడళ్ల స్టార్లతో పాటు, ఎలక్ట్రికల్ వెలుగులుని విరజిమ్మే స్టార్లు సైతం మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి. దీంతో పాటు వివిధ మోడళ్లలో శాంతాక్లాజ్(క్రిస్మస్ తాత) బొమ్మలు, క్రిస్మస్ ట్రీలు, డింగ్‌డాంగ్ బెల్స్‌తో పాటు, క్రిస్మస్ పండగకు అలంకరించేందుకు ప్రత్యేకమైన పశువుల పాక, ఇతర బొమ్మలు సైతం లభిస్తున్నాయి. ఈ నేపథ్యంలో క్రైస్తవ సోదరులతో మార్కెట్ సందడిగా మారింది. వారికి కావాల్సిన మోడళ్లను ఎంపిక చేసుకుని మరీ కొనుగోలు చేస్తున్నారు. ఇప్పటికే రాజమహేంద్రవరం నగరంతో పాటు, రాజమహేంద్రవరం రూరల్, కడియం మండలాల్లోని గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు ఊపందుకున్నాయి.

అందుబాటులో వివిధ మోడళ్లు

క్రిస్మస్ పండగ సందర్భంగా మార్కెట్‌లో వివిధ రకాల మోడళ్లు లభిస్తున్నాయి. స్టార్లు కాగితం, ప్లాస్టిక్‌తో పాటు, ఎలక్ట్రికల్ స్టార్లు సైతం లభిస్తున్నాయి. స్టార్లు రూ.10 నుంచి రూ.600 వరకు కాగితానివి, ప్లాస్టిక్‌వి లభిస్తుండగా, ఎలక్ట్రికల్ స్టార్లు రూ.వంద నుంచి రూ.వెయ్యి వరకు లభిస్తున్నాయి. క్రిస్మస్ ట్రీలు రూ.20 నుంచి రూ.8 వేల వరకు ఉండగా, శాంతాక్లాజ్‌లు రూ.30 నుంచి రూ.5 వేల వరకు ధరలు పలుకుతున్నాయి. దీంతో వివిధ అలంకరణ సామగ్రి సైతం అందుబాటు ధరలో ఉన్నాయి. డింగ్‌డాంగ్ బెల్స్, విద్యుత్ ల్యాంప్స్ ఇలా అనేక రకాలు మార్కెట్‌లో లభ్యమవుతున్నాయి. దీంతో క్రైస్తవ సోదరులు మార్కెట్‌లో కొనుగోలు చేసి, వారి ఇళ్లను, చర్చిలను సుందరంగా అలంకరిస్తున్నారు. నగరంలోని ప్రతి చర్చి, క్రైస్తవ సోదరుల ఇళ్లు క్రిస్మస్ స్టార్లు, విద్యుత్ వెలుగులతో కళకళలాడుతున్నాయి.



శాంతాక్లాజ్(క్రిస్మస్ తాత)



వివిధ రకాల క్రిస్మస్ ట్రీలు

అమ్మకాలు భారీగా..



క్రిస్మస్ పండగ సంబంధించి ప్రతి వస్తువు మా వద్ద లభిస్తుంది. స్టార్లు, క్రిస్మస్ ట్రీ, శాంతాక్లాజ్‌లతో పాటు, క్రిస్మస్ అలంకరణ వస్తువులన్నీ విక్రయిస్తున్నాం. క్రిస్మస్ పండగ నెల డిసెంబర్ రాగానే అమ్మకాలు భారీగా జరుగుతుంటాయి. సరసమైన ధరలకు లభిస్తాయి.

– **నితీష్ జైన్**, వ్యాపారి, సీతమ్మ సందు, రాజమహేంద్రవరం

అందుబాటులో ఎలక్ట్రికల్ స్టార్లు



క్రిస్మస్ పండగకు సంబంధించి మా వద్ద ఎలక్ట్రికల్ అలంకరణ వస్తువులు లభిస్తాయి. వివిధ మోడళ్లలో ఎలక్ట్రికల్ స్టార్లు, క్రిస్మస్ ట్రీలు, వివిధ రకాల అలంకరణ విద్యుత్ లైటింగ్స్, డింగ్‌డాంగ్ బెల్స్ లభిస్తాయి. క్రిస్మస్ సందర్భంగా అమ్మకాలు బాగున్నాయి.

– **విక్రమ్ పురోహిత్**, వ్యాపారి, గంటాలమ్మ గుడి వీధి, రాజమహేంద్రవరం







నృత్య రూపకంలో అలరించిన భంగిమలు

రసవత్తరం.. భామాకలాపం..

ప్రకాశం నగర్: గోదావరి తీరాన ఆదివారం సాయంత్రం నవ జానార్దన పారిజాతం నృత్య రూపకం నగరవాసులను అలరించింది. స్థానిక ఆనం కళాకేంద్రంలో నాట్యాచార్య ఆచంట చంద్రశేఖర్ శిష్య బృందం నుంచి తొమ్మిది మంది సత్యభామలు ఒక వేదికపై భామా కలాపాన్ని ప్రదర్శించారు. అతి పురాతన నాట్యమైన నవ జనార్దన పారిజాతం నృత్య రూపకాన్ని ప్రదర్శించిన కళాకారులు తమ అద్భుత ప్రదర్శనతో ఆహూతులను మంత్రముగ్ధుల్ని చేశారు. పూర్వకాలంలో జనార్దన స్వామి ఆలయంలో దేవాదాసీలు చేసే నాట్యంగా ప్రసిద్ధి చెందినదని నాట్యాచార్యుడు చంద్రశేఖర్ చెప్పారు. పవిత్ర గోదావరి తీరాన తొమ్మిది జనార్దన స్వామి ఆలయాల్లో సత్యభామ సమేతుడై స్వామివారు కొలువుదీరి ఉండడం వల్ల సత్యభామ చేసే కలాపాలకు నవ జనార్దన పారిజాతం అనే పేరు వచ్చిందని తెలిపారు. అటువంటి నృత్య రూపకాన్ని ప్రదర్శించడం అదృష్టంగా ఆయన అభివర్ణించారు.



సినిమాలు



శ్యామల	:	పుష్ప–2
సూర్యమినీ	:	పుష్ప–2
సూర్యప్యాలెస్	:	పుష్ప–2
శివజ్యోతి	:	పుష్ప–2
అనుశ్రీ	:	పుష్ప–2
స్వామి	:	పుష్ప–2
అశోక	:	పుష్ప–2
రాజా	:	పుష్ప–2
రంభ	:	పుష్ప–2
ఊర్వశి	:	పుష్ప–2
మేనక	:	పుష్ప–2
కుమారి	:	పుష్ప–2
అప్సర	:	పుష్ప–2
నామవరం		
వీఎస్ మహల్	:	పుష్ప–2
ధవళేశ్వరం		
మురళీకృష్ణ	:	పుష్ప–2
కడియం		
వెంకటసూర్య	:	పుష్ప–2

సూర్యదేవుడికి ప్రత్యేక పూజలు

పెదపూడి: జి.మామిడాడ గ్రామంలో ప్రసిద్ధి చెందిన ఉషా, చాయ, పద్మిని, సౌంజ్ఞ సమేత సూర్యనారాయణ మూర్తి ఆలయంలో స్వామి వారికి ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు వెంకట నరసింహాచార్యులు, మరికొంత మంది అర్చకులు ఉదయం స్వామికి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు.

డిజిటల్ అరెస్ట్ అంటూ రూ.4.5 లక్షలకు టోకరా

కంబాలచెరువు: కేసులున్నాయని, డిజిటల్ అరెస్టు చేస్తామంటూ ఓ వ్యక్తిని మోసం చేసి రూ.4.5 లక్షలు కాజేసిన సంఘటనపై వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఆదివారం కేసు నమోదైంది. స్థానిక జాంపేటకు చెందిన సి.ఆదిత్యకు గత నెల 12న అపరిచిత వ్యక్తి నుంచి ఫోన్‌కాల్ వచ్చింది. ల్యాండ్ ల్యాండరింగ్ చేశావంటూ ఆదిత్యను ఆ అపరిచిత వ్యక్తి బెదిరించాడు. ఈ కారణంగా డిజిటల్ అరెస్టు చేస్తున్నామంటూ చెప్పాడు. దీంతో భయపడిన ఆదిత్య రూ.4.5 లక్షలు అతనికి చెల్లించాడు. దీనిపై ఆదిత్య పోలీసులను ఆశ్రయించగా, కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

14న ఆంజనేయస్వామి తీర్థ మహోత్సవం



రంగంపేట: మండల కేంద్రం రంగంపేట గ్రామంలో కొలువుదీరిన అభయాంజనేయ స్వామి వార్షిక తీర్థ మహోత్సవాన్ని ఈ నెల 14న నిర్వహించడానికి అభయాంజనేయ ఉత్సవ కమిటీ ఏర్పాట్లు చేస్తోంది. 14వ తేదీ శనివారం స్వామివారికి అభిషేకాలు, తమలపాకులు, సింధూరంతో పూజలు నిర్వహిస్తారు. రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు, తీన్‌మార్‌తో పాటు బాణాసంచా పోటీలు నిర్వహిస్తారు. పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను ఆలయ కమిటీ నిర్వాహకులు అందిస్తారు.

కోరుకొండలో షష్ఠి సందడి

మధురపూడి: కోరుకొండలో వల్లీ, దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్ఠి ఉత్సవాల రెండో రోజు ఆదివారం సందడి నెలకొంది. ఉదయం స్వామి వారికి అభిషేకాలు జరిగాయి. భక్తులు స్వామిని దర్శించుకున్నారు. సెలవు రోజు కావడంతో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. ఉత్సవాల సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేసిన విద్యుద్దీపాలంకరణ ఆకట్టుకుంది. రాత్రి స్థానిక స్వామివారి కల్యాణ మండపంలో సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. పాలకొల్లు వారి ఆర్కెస్ట్రా అందర్నీ ఆకట్టుకుంది.



కోరుకొండ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్ఠి ఉత్సవాల్లో విద్యుద్దీపాలంకరణ

కడియం నర్సరీలు

శ్రీఈశ్వరఫామ్ నర్సరీ	తాడాల విష్ణుచక్రవర్తి సన్స్	9440536611
శ్రీ ఈశ్వర నర్సరీ	తాడాల వీరాస్వామి (పెదకాపు)	9948417279
	తాడాల వీరన్న	9392452224
	తాడాల సత్యనారాయణ	9440444997
డాల్ఫిన్ నర్సరీ	తాడాల వీరవెంకట్రావు(బాబ్జి)	9989053949
ఉదయసిరి నర్సరీ	ఈలి సత్తిబాబు	9493338884
శ్రీవీరవెంకట శ్రీనివాసా నర్సరీ	పాటంశెట్టి వెంకట్రాయుడు	9440530534
శ్రీకోదండరామ నర్సరీ	వరదా రామకృష్ణ, బ్రదర్స్	9440361472
శ్రీ స్వాతి నర్సరీ	చిలుకూరి త్రిమూర్తులు	9866414104
శ్రీ వి.వి. సత్యదేవ నర్సరీ	కొత్తపల్లి రాముడు, బ్రదర్స్	9440530515
వసుంధర నర్సరీ	అడపా వెంకటేశ్వరరావు, సన్స్	9966545871
శ్రీ సీతారామ నర్సరీ	తానింకి నాగేశ్వరరావు, బ్రదర్స్	9440156724
స్వామీస్ నర్సరీ	కంచుమర్తి నాగేశ్వరరావు, బ్రదర్స్	9440846158
గోకుల్ నర్సరీ	దండుబోయిన వి.వి. సత్యనారాయణమూర్తి	9440339445
శ్రీ శ్రీనివాసరైతు నర్సరీ	సుంకర గోవిందు	9440444797
శ్రీ వేంకటేశ్వర నర్సరీ	తాడాల కొండయ్య	0883 2453334
శ్రీ రామా నర్సరీ	రత్నం వీరభద్రరావు	9399997977
తాళం నర్సరీ	తాళం సత్యనారాయణ	9849987577
గోదావరి నర్సరీ	తూపాటి వీరబాబు	9849550096
శ్రీ వెంకటసత్యనారాయణ నర్సరీ	పాటంశెట్టి ఆదినారాయణ	9908249414
శ్రీ వెంకటదుర్గా నర్సరీ	పాటంశెట్టి వాసు	9440175930
శ్రీ హేమా గార్డెన్స్	నాళ్ళ వేణుగోపాల్	9704911144
శ్రీ సత్యనారాయణ నర్సరీ	నాగిరెడ్డి సూర్యారావు, సన్స్	9966485558
సత్యం నర్సరీగార్డెన్స్	పాటంశెట్టి చినమహాలక్ష్మినాయుడు, సన్స్	9849666439
శ్రీ రాజరత్నం నర్సరీ	కొత్తపల్లి గంగరాజు, సన్స్	9849640655
శ్రీ గోవిందా నర్సరీ	కడియం నారాయణరావు, బ్రదర్స్	9010050720
శ్రీ వెంకటసాయి నర్సరీ గార్డెన్స్	ఉప్పులూరి వీరాస్వామి, సన్స్	9030183889
శ్రీ దుర్గా శ్రీనివాసా నర్సరీ	పాటంశెట్టి నాగేశ్వరరావు, సన్స్	9912711910
శ్రీ వెంకటదేవినర్సరీ	పాటంశెట్టి శ్రీనివాసరావు	9440463503
శ్రీ సత్యరామయ్య నర్సరీ	పాటంశెట్టి రామయ్యగారి సత్యనారాయణ, సన్స్	9440341887
శ్రీ రాజేశ్వరి నర్సరీ	పాటంశెట్టి సుబ్బారావు, సన్స్	9948227726
శ్రీ శివరత్నగణపతి	గెడ్డం ఆదినారాయణ, సన్స్	9849178899
శ్రీ వీరభద్రనర్సరీ, గార్డెన్స్	కొత్తపల్లి వెంకటేశ్వరరావు	9441026375
శివరామనర్సరీ, శివరామ ఫ్లవర్ మర్చంట్స్	పాటంశెట్టి రామారావు సన్స్	9441044078
శ్రీ రామసాయి నర్సరీ	బీవీవీ సుబ్రహ్మణ్యం	9948075239
శ్రీ వెంకట రమణ నర్సరీగార్డెన్స్	దర్మాసనం గోవిందరాజు, సన్స్	9440338116

భక్తిప్రపత్తులతో ఖకార్షా ఔలియా ఉరుస్



దర్గాలో ఖకార్షా ఔలియా సమాధి



దర్గాలో ప్రార్థనలు చేస్తున్న ముజావర్ అల్లాబక్ష్ తదితరులు



దర్గా నుంచి గంధాన్ని తీసుకువెళుతున్న భక్తులు

- ఘనంగా 297వ గంధోత్సవం
- వివిధ ప్రాంతాల నుంచి భారీగా హాజరైన భక్తులు



ఊరేగింపులో పాల్గొన్న భక్తులు



ఊరేగింపులో సంప్రదాయబద్ధంగా తీసుకువెళుతున్న గుర్రం

ఆల్కాట్‌తోట(రాజమహేంద్రవరం రూరల్): నగరంలోని ప్రధాన రైల్వే స్టేషన్‌కు వెళ్లే మార్గంలో ఇన్నీసుపేట ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల సమీపాన ఉన్న ఖకార్షా ఔలియా దర్గాలో ఉరుస్ ఉత్సవంలో భాగంగా కీలకమైన గంధోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. కులమతాలకు అతీతంగా, దూర ప్రాంతాల నుంచి సైతం భక్తులు భారీగా హాజరయ్యారు. దర్గా కమిటీ ఆర్గనైజర్, ముజావర్ షేక్ అల్లాబక్ష్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు సంప్రదాయబద్ధంగా కొనసాగాయి. ఉదయం నుంచి భక్తులు దర్గాకు హాజరై, ప్రార్థనలు నిర్వహించారు. మధ్యాహ్నం దర్గా వద్ద నుంచి గంధాన్ని గుర్రం, ఫకీర్ల మేళాలతో ఊరేగింపు చేపట్టారు. తాడితోట, దానవాయిపేట, జాంపేట మీదుగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఊరేగింపు నిర్వహించి, సాయంత్రానికి తిరిగి దర్గాకు చేరుకుంది. అక్కడ గంధాన్ని ఉంచి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా దర్గా ప్రాంగణంలో ఉదయం, సాయంత్రం మహాన్నదానం ఏర్పాటు చేశారు. దర్గా వద్ద ఐదు ప్రదక్షిణలు చేస్తే, కష్టాల నుంచి బయట పడతారన్న విశ్వాసం.మేరకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ముజావర్లు షేక్ మదీనాపాషా. షేక్ హుస్సేన్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.